సీనియర్ జర్నలిస్టు కోల జనార్ధన్ సారధ్యంలో ...
TEL TEL/2014/58777
మున్నూరుకాపు న్యూస్
MUNNURUKAPU GLOBAL NETWORK
శనివారం, 24 అక్టోబర్ 2026

పటేల్స్ మ్యాట్రిమోని
తెలంగాణ
సెల్: 9866 010 868

మున్నూరు కాపు కృషి పరపతి సంఘం వరంగల్ ఆధ్వర్యంలో

జమ్మూ విహారయాత్ర

175 సభ్యులతో ప్రయాణం.. ఐక్యత చాటుతున్న మున్నూరు కాపులు







వరంగల్ జిల్లా (మున్నూరు కాపు న్యూస్): మున్నూరు కాపు కృషి పరపతి సంఘం వరంగల్ ఆధ్వర్యంలో జమ్మూ విహారయాత్రకు శ్రీకారం చుట్టారు 2014లో స్థాపించిన మున్నూరు కాపు కృషి పరపతి సంఘం మున్నూరు కాపు కుటుంబాలను విహార యాత్రకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఆవిర్భవించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి సంఘ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో విహారయాత్రకు వెళ్తారు. ఈ సందర్భంగా 2026 సంవత్సరంలో విహారయాత్రను జమ్ముకు వెళ్లేందుకు కమిటీ నిర్ణయించగా 175 మంది సభ్యులు ఆమోదించి విజయవంతంగా అక్టోబర్ 23వ తేదీ రాత్రి 9 గంటలకు వరంగల్ నుండి నాలుగు బస్సులలో హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కు బయలుదేరారు అక్కడినుండి ఢిల్లీ నుండి విమానాల ద్వారా బయలుదేరి వారం రోజులపాటు జమ్మూలోని వైష్ణో దేవి దేవాల యంతో పాటు దళ్ శంకర్, సాయి గార్డెన్ కీర్భవాని టెంపుల్, భూటానికల్ గార్డెన్, గుల్ మార్క్, గుండాల కేబుల్ కార్ మంచు ప్రదేశం, బెటర్ ర్యాలీ, అరవ్ ర్యాలీ, బెల్గాం చందనవాడి లాంటి అత్యంత ప్రతిష్టాత్మక మైన పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు. ఈ సందర్భంగా టూర్ అండ్ ట్రావెల్స్ వారితో ఒప్పందం ప్రకారం రుచి కరమైన,నాణ్యత కలిగిన వసతి మరియు బస్సులను ఏర్పాటు చేశారు. కాగా ఈ విహారయాత్రను శుక్రవారం రాత్రి వరంగల్ ఫోర్ట్ రోడ్ లోని జన్మభూమి జంక్షన్ యందు ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చాంబర్ ఆఫ్ కామర్స్ వరంగల్ మాజీ అధ్యక్షులు ఖటకం పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరై జండా ఊపి ప్రారంభించారు 300 మంది సభ్యులు గలిగిన 12 సంవత్సరాల అను భవం కలిగిన సంఘం నుండి ప్రతి రెండు సంవ త్సరాలకు ఒకసారి మున్నూరు కాపు కుటుంబ సభ్యులు విహారయాత్రకు వెళ్లడం అభినందనీయమన్నారు నిత్యజీవితంలో బిజీ కలిగిన వ్యాపారస్తులు, ఉ ద్యోగస్తులు, యువకులు, విద్యావంతులు కృషి సంఘం ద్వారా విహారయాత్రకు వెళ్లడం వారికి ఆరోగ్యంగా ఉ ల్లాసం, ఉత్సవం లభిస్తుంది అన్నారు. కృషి కమిటీని, సహకరిస్తున్న సభ్యులను ఆయన అభినందించారు. సంఘం అధ్యక్షులు పెంచాల నరసయ్య పటేల్ మాట్లా డుతూ 175 మంది సభ్యులకి గాను నాలుగు విభా గాలుగా విభజించి ప్రతి 40 మందికి ఒకరిని ఇన్చార్జిగా మరొకరిని సహా ఇన్చార్జిలుగా నియమించడం జరిగిం దని సభ్యులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పా టు చేయడం జరిగిందన్నారు గత విహారయాత్రల అను భవంతో విహారయాత్రను సంతోషంగా, ఆరోగ్యకరంగా, విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు ఎందుకు సభ్యుల సహకారం ఎంతో విలువైనది ముఖ్యమైనది అన్నారు కాగా ఈ విహారయాత్ర ప్రారంభోత్సవ సమావేశంలో మున్నూరు కాపు కృషి సంఘం గౌరవ అధ్యక్షులు కోల జనార్ధన్ పటేల్, అధ్యక్షులు పెంచాల నర్సయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి కోలకృష్ణ, కోశాధికారి చిట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోరిగం నర్సింగం, సాహయ కార్యదర్శి కొమ్మిని రాజేందర్ పటేల్, ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులు, వనం రఘు, ఇమ్మడిశెట్టి రామకృష్ణ, తోట మధు, తంగేళ్ల సదానందం, బొల్లం రాజు,గౌరవ సలహాదారులు జూలూరు గంగాధర్ పటేల్ తో పాటు కార్యవర్గం, కమిటీ సభ్యులు, సలహాదారులు, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

Kola Janardhan Patel
Editor And Founder
Cell: 9866010868
Munnurukapu
RNI No. TEL TEL 2014/58777
Munnurukapu Magazine
& Patels Matrimony
munnurukapuwgl@gmail.com
Warangal Hyderabad Telangana

RNI : TELETEL/2014/58777
మున్నూరుకాపు
మాసపత్రిక
9866 010 868
పటేల్స్ మ్యాట్రిమోని
తెలంగాణ

కోల జనార్ధన్ పటేల్ Cell: 9866010868
ఎడిటర్
Munnurukapu RNI No. TEL TEL 2014/58777
మున్నూరుకాపు మాస పత్రిక &
వివాహపరిచయ వేదిక
email: munnurukapuwgl@gmail.com